# కాంగ్రెసోళ్ల మాటవింటే ఆగమైతరు

- మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి
- నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం

పాల్గొంటున్న కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని



మ్యానిఫెస్టోను వివరిస్తున్న సింగిరెడ్డి వాసంతి

శ్రీరంగాపురం, నవంబర్ 24: ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు కాంగ్రెసోళ్ల మాటలు వింటే ప్రజలు ఆగమైతరని వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పరితపించే మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని శుక్రవారం మండల కేంద్రంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి వాసంతి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రూ.20లక్షలతో సబ్ సెంటర్, రూ.10లక్షలతో నూతన డ్రైనేజీల నిర్మాణం, రూ.కోటి84లక్షలతో 35 సీసీరోడ్ల నిర్మాణం, రూ.కోటి98లక్షలతోమిషన్ భగీరథ పథకం ద్వారా 1,132 నల్లా కలెక్షన్లు, రూ.31లక్షలతో కేజీబీవీ భవన నిర్మాణం, రూ.31 లక్షలతో ఎమ్మార్సీ భవనం, రూ.85లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతుల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్‌రెడ్డి చేయించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి, సమస్యలను తీరుస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన నిరంజన్‌రెడ్డికి మహిళలు, యువకులు, రైతులు తమ సహకారం అందించాలని కోరారు. పేదలకు తెలంగాణ ప్రభుత్వం, మంత్రి నిరంజన్‌రెడ్డి ఎల్లప్పుడు తోడుగా ఉంటాడన్నారు. బీఆర్ఎస్ పాలనతోనే సువర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి పనులను ప్రతి గడపకూ చేరవేసి ఓటర్లకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామి, ఎంపీపీ గాయత్రి, బీఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజు, మహేశ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్‌లో ముస్లిం ఓటరుతో మాట్లాడుతున్న సింగిరెడ్డి వాసంతి





శ్రీరంగాపూర్‌లో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న మంత్రి కూతురు తేజశ్విని



పెబ్బేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి

## ప్రజల మనిషి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, నవంబర్ 24: మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రజల మనిషిగా పేరొందారని, ఆయనకు మరో అవకాశం ఇస్తూ ఎమ్మెల్యేగా గెలిపించాలని పెబ్బేరు పురపాలిక బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో విస్తృతంగా పర్యటించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మంత్రిగా నిరంజన్‌రెడ్డి నియోజవర్గాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నారని, అభివృద్ధి మధ్యలో ఆగిపోకూడదంటే రెండోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రగతి దశదిశలా వికసించిందని చెప్పారు. సీఎం కేసీఆర్ వల్లే ఇది సాధ్యమైనందున బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, సాయిరెడ్డి, రాజు, బజారు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




పెద్దమందడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



## జోరుగా ఇంటింటి ప్రచారం

పెద్దమందడి, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు అధ్యక్షుడు సేనాపతి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమందడి మండలాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక నాయకుడు పేర్కొన్నారు. మనందరం మరోసారి మంత్రికి అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మోజర్లలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని స్థానిక శివాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పల్లె సత్యనారాయణ, కురుమూర్తి, ప్రతాప్‌రెడ్డి, పుల్లన్నయాదవ్, రాధాకృష్ణ, లోకేశ్, మోజెర్ల సర్పంచ్ సునీత, రామకృష్ణ, సతీశ్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



మోజర్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఖిల్లాలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## ఖిల్లాలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఖిల్లాఘణపురం, నవంబర్ 24: మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. శుక్రవారం ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గొడుగు సత్యం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు అప్పులు, కన్నీళ్లు, ఆకలిచావులు మిగిల్చిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో నిరంజన్‌రెడ్డి చొరవ తీసుకొని ప్రాజెక్టుల నిర్మాణానికి నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. నీరు లేక బీళ్లుగా మారిన భూములను సస్యశ్యామలంగా మార్చేందుకు కేఎల్ఐ మెయిన్ కెనాల్‌కు 16కిలోమీటర్ల దూరంలో ఉన్న లట్టుపల్లి శివారు వద్ద రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేసి ఖిల్లాఘణపురం బ్రాంచి కెనాల్ ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరును అందించారన్నారు. ఖిల్లాఘణపురం, పెద్దమందడి, భూత్పూర్, అడ్డాకుల మండలాలకు సాగునీటిని అందించారని పేర్కొన్నారు. ధరణితో రావడంతో రైతులకు పారదర్శకత పెరిగింది, డిజిటల్ రికార్డులను తీసుకురావడంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి రైతులకు మేలు జరిగిందన్నారు. గతంలో వ్యవసాయ రంగాన్ని ఆగమాగం చేసిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఎం ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. దండగ అన్న వ్యవసాయన్ని పండుగ చేసిన దమ్మున నాయకుడు మంత్రి నిరంజన్‌రెడ్డి అని.. కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అప్పారెడ్డిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు